# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
RNI: TELTEL/2023/88710
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్





**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 7 శనివారం 7 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు
# కేంద్రం చేయూత

- విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం
- సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి





హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది.

మిగతా 2లో...




ఐదు రోజుల్లో పదిలక్షల మందికి
## ఆహారం
➤ అక్షయపాత్ర అధ్యక్షుడు వంశీదాస్ ప్రభు వెల్లడి

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే

మిగతా 2లో...

దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ
## భంగం కలగకూడదు



లక్నో, తెలంగాణ ముచ్చట్లు : యుద్ధానికి సాయుధ బలగాలు సిద్ధంగా ఉండాలంటూ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరణ ఇచ్చారు. దేశ శాంతికి ఎట్టి

మిగతా 2లో...

## జలదిగ్బంధనంలో వనదుర్గా ఆలయం

మెదక్,తెలంగాణ ముచ్చట్లు : మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గమాత ఆలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నది. భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో సింగూరు ప్రాజెక్టు రెండు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు పొంగుతున్నది. వరద ఉధృతికి ఆలయంలోకి నీరు చేరింది. గత ఆరు రోజులుగా ఆలయం నీట మునిగే ఉన్నది. ఈ నేపథ్యంలో రాజగోపురంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసిన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో వెల్లడించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తుండటంతో మంజీరా నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు

మిగతా 2లో...


తెలంగాణ ఉద్యమనేత
## జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

- జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- నివాళి అర్పించిన హరీష్ రావు..జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి



2లో

తెలుగు రాష్ట్రాలకు సాయంపై
## హోంశాఖ కీలక ప్రకటన



ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : వరదలు తెలుగు రాష్ట్రాలను ముం చెత్తాయి. వరదనీటితో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు సాయం అందజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. దాంతో కేంద్ర హోం శాఖ రంగంలోకి దిగింది. సహాయక చర్యల్లో పాల్గొంది. తెలుగు రాష్ట్రాలకు అందజేసిన వరద సాయం గురించి హోం శాఖ శుక్రవారం సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేసింది.

**ప్రధాని ఆదేశాలతో..**

ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు అందజేశాం. ఆంధ్రప్రదేశ్,

మిగతా 2లో...



## పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

♦ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్

మిగతా 2లో...

## అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా

• బీజేపీ జమ్మూకశ్మీర్ మేనిఫెస్టో విడుదల



జమ్మూ, తెలంగాణ ముచ్చట్లు : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో బీజేపీ విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు జమ్మూలో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. అభివృద్ధి, భద్రత, ఆర్థిక వృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బీజేపీ స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లో సుస్థిరత, ప్రగతికి బీజేపీ కట్టుబడి ఉంటుందని తెలిపింది. జమ్మూకశ్మీర్ విషయంలో బీజేపీ చిరకాలంగా అనుసరిస్తున్న విధానాన్ని మేనిఫెస్టో విడుదల సందర్భంగా అమిత్‌షా ప్రస్తావిస్తూ, బీజేపీకి ఈ ప్రాంతంలో చారిత్రక అనుబంధం ఉందన్నారు. పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులు చేసిన కృషిని గుర్తుచేశారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేము నిరంతరం ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాం. కశ్మీర్ భారత అంతర్భాగం. ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుంది. కశ్మీర్ అభివృద్ధి భారత్ అభివృద్ధిలో భాగంగా ఉంటుంది. ఇందుకు బీజేపీ కృతనిశ్చయంతో ఉంది" అని చెప్పారు.

మిగతా 2లో...

ఖైరతాబాద్ గణపతిని
## చూశారా..



2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : పాల్లెపాక రాజేష్



# సంపాదకీయం

## చిత్తశుద్ధి లేని 'శివ' పూజలేల?

దైవీకరణ రాజకీయాల (నాయకులను దైవసమానంగా ఆరాధించడం)లో దైవాంశ సంభూతులు ఉంటారు. మన మధ్య ఉన్నా లేదా కీర్తిశేషులు అయినా వారిని పల్లెత్తు మాట అనడానికి వీలులేదు. మరి ఆ నేతల స్మృతికి అపచారం జరిగితే సహించడమనే ప్రసక్తే లేదు. మన సువిశాల భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోను ఆ బాల గోపాలం ఆరాధనకు పాత్రులవుతున్న మహాపురుషులు ఉన్నారు. ఎన్నటికీ వారి కీర్తికాంతులు మసకబారవుబీ యశోతేజస్సు వెలవెలబోదు. మహారాష్ట్ర అంటే మనకు గుర్తుకువచ్చేదెవరు? ఛత్రపతి శివాజీ. అవును, ఆయన మహారాష్ట్రీయుల మహోన్నత ఆరాధ్యవీరుడు. పరిపాలకుడుగా సైతం ఆయన వారికి ప్రాతఃస్మరణీయుడు. సరే, నేనూ నా సొంత శివాజీ మహరాజ్ పాఠం నేర్చుకున్నాను. అది 1990ల నాటి మాట. ముంబై విమానాశ్రయానికి పునఃనామకరణం విషయమై ప్రజల్లో తర్జన భర్జనలు జరుగుతున్న సందర్భమది. భారత పౌర విమానయాన చరిత్ర పథనిర్దేశకుడు అయిన జెఆర్‌డి టాటాకు ఆ గౌరవం దక్కాలని నేను నా కాలమ్‌లో నొక్కి చెప్పాను. వెన్వెంటనే శివసేన నాపై విరుచుకుపడింది. ఆ పార్టీ అధికార పత్రిక నా ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఒక ఆగ్రహపూరిత సంపాదకీయం రాసింది. ముంబై విమానాశ్రయానికి మరాఠా విప్లవవీరుడి పేరిటే పునఃనామకరణం చేయాలని, ఆ గౌరవానికి మరెవ్వరి పేరునైనా పరిశీలించడం సైతం శివాజీ స్మృతికి అపచారం చేయడమే అవుతుందని తెగేసి చెప్పింది. నేను రాసిన వ్యాసాన్ని ఉపసంహరించు కోకపోతే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవలసివస్తుందని బెదిరిస్తూ మా కార్యాలయానికి ఫోన్ కాల్స్ వచ్చాయి. మూడు దశాబ్దాల నాడు నేను నేర్చుకున్న పాఠం నేడు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని వెన్నాడుతోంది, ఇబ్బంది పెడుతోంది, చికాకుపరుస్తోంది. సింధు దుర్గ్‌లో కొత్తగా ప్రతిష్ఠించిన శివాజీ మహరాజ్ విగ్రహం ఇటీవల కూలి పోయింది. ప్రజలు కలతచెందారు. భావోద్రేకం బద్దలయింది. రాజకీయులు, ఊహించిన విధంగానే ప్రతిస్పందించారు. పాలక, ప్రతిపక్ష నేతలు పరస్పరం నిందించుకున్నారు. వాగ్యుద్ధాలకు దిగారు. శివాజీ విగ్రహం ఎందుకు కూలింది? మహారాష్ట్ర ప్రభుత్వం తొలుత ఆ పాపాన్ని భారత నావికా దళానికి అంటగట్టడానికి ప్రయత్నించింది. అయితే మరింత నష్టం జరగకముందే నేవీపై తన అభియోగాన్ని ఉపసంహరించుకున్నది. శివాజీ ప్రతిమ కూలిన చోటే మరో బృహత్ శివాజీ విగ్రహాన్ని నెలకొల్పుతామని ప్రజలకు వాగ్దానం చేసింది. విపక్షాలు సంయమనం పాటిస్తాయా? నిరసన ప్రదర్శనలను కొనసాగించాయి. విగ్రహ నిర్మాణంలో ప్రభుత్వం అవినీతికి పాల్పడడం వల్లే ఆ ప్రతిమా భంగం సంభవించిందని ఆరోపించాయి. మరి అసెంబ్లీ ఎన్నికలు ఆసన్నమైన తరుణమిది. కనుక విగ్రహ పతనం రాజకీయాకరణ కావడం అనివార్యం. ఈ భావోద్వేగ అంశం కాకపోతే మరేది రాజకీయ ప్రయోజనాలకు తోడ్పడుతుంది కనుక? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2002 గుజరాత్ ఊచకోతల నాటి నుంచి నేటి దాకా ఎప్పుడైనా బహిరంగంగా క్షమాపణలు చెప్పడం మీరు విన్నారా? కన్నారా? సింధ్ దుర్గ్‌లో శివాజీ విగ్రహం కూలిపోయిన వైనంతో ఆయనకు మరో గత్యంతరం లేకపోయింది. ఆ సంఘటనపై ఆయన బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. అవును మరి, పోయిన డిసెంబర్‌లోనే కదా మహా ఆర్భాటాల మధ్య ఆయన ఆ బృహత్ విగ్రహాన్ని ఆవిష్కరించింది! అసలు ఆ శిలా శివాజీని తొలుత 6 అడుగుల నిడివిలో ఉంచాలని ఉద్దేశించారు. అయితే ఆకస్మికంగా అది 35 అడుగుల విగ్రహంగా రూపుదాల్చింది. ఆ బృహత్ విగ్రహ నిర్మాణానికి సరైన సామగ్రి ఉపయోగించారా? దర్యాప్తు జరిగితీరవలసిన విషయమిది. విగ్రహ నిర్మాణం వేగంగా జరిగింది. ఎందుకు? జాతీయ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనే ఆరాటమే సుమా! ఈ హడావుడిలో నిర్మాణ కార్యక్రమంపై సరైన పర్యవేక్షణను ఉపేక్షించారు. అవినీతి జరిగిందా? ప్రశ్న అనవసరం. సరైన దర్యాప్తే అసలు బాగోతాన్ని వెల్లడించగలదు. పరస్పర ఆరోపణలు, అభిశంసనల ఆవలకు దృష్టి సారించండి. మహా శక్తిమంతుడు అయిన మొగల్ చక్రవర్తిని ఎదిరించి నిలిచిన ఆ మహానాయకుడి శిలావిగ్రహం మట్టి బొమ్మలా కూలిపోయిన వైనంపై నిశితంగా ఆలోచించండి. మన పరిపాలనా పద్ధతి, మరీ ముఖ్యంగా రాజకీయ వ్యవస్థ ప్రాధాన్యతల గురించి ఆ కూలిన ప్రతిమ చెప్పుతున్నదేమిటి? మహారాష్ట్ర వ్యాప్తంగా, సువిశాల భారతావనిలో మరెన్నో చోట్ల చిన్న, పెద్ద శివాజీ విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ప్రతి పల్లె, పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఒక సాధారణ దృశ్యం. అలాగే మహారాష్ట్రలోని ప్రతి పట్టణంలోని ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహం మీకు తప్పక కనిపిస్తుంది. ఒక ఆరాధ్య నాయకుడి వారసత్వాన్ని స్వాయత్తం చేసుకునేందుకు ఆ గౌరవనీయుడి విగ్రహాన్ని నెలకొల్పడం లేక ఒక స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం పాలక పార్టీలకు ఒక సులభ మార్గమయిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి అధికారానికి వచ్చినప్పుడు అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠాపన, స్మారక చిహ్నాల ఏర్పాటు ఆమె ప్రభుత్వ ప్రధాన వ్యాపకంగా వర్ధిల్లింది. భక్తిప్రపత్తులతో బాబా సాహెబ్‌ను కొలిచే అభిమానగణాలతో మమేకమవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ అభిలషించింది. అయితే ఆ మహా దేశభక్తుడు, ప్రజాస్వామ్య దార్శనికుడు జాతి జీవనంలో సుస్థిరపరిచిన రాజ్యాంగ విలువలు, సంప్రదాయాలను పాటించడాన్ని మాయావతి పార్టీ మరచిపోయింది.

## దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదు

పరిస్థితుల్లోనూ భంగం కలగరాదనే ఉద్దేశంతోనే తాను ఆ ప్రకటన చేసినట్టు చెప్పారు. శుక్రవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, భారతదేశ సందేశం 'వసుధైక కుటుబం' అని, భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని అన్నారు. అయితే ఇవాల్టి భౌగోళిక రాజకీయ పరిస్థితుల రీత్యా దేశంలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పేందుకు భారతదేశం ఎల్లప్పుడూ యుద్ధానికి సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రపంచ దేశాల్లో వసుధైక కుటుంబం సందేశాన్ని ఇచ్చిన ఏకైక దేశం భారత్ ఒక్కటే. ఇండియా ఎప్పుడూ శాంతిని కోరుకుంటుంది. శాంతి సందేశాన్ని చాటుతుంది. అయితే ఇవాళ మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో దేశంలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పాలంటే యుద్ధానికి సన్నద్ధంగా ఉండాలని సాయుధ బలగాలకు సూచించాను. అలా ఉన్నప్పుడే ఇండియా శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగదు" అని రాజ్‌నాథ్ వివరించారు. శాంతి, స్థిరత్వానికి ఉత్తర సరిహద్దు, పొరుగుదేశాల్లో నెలకొన్న పరిస్థితులు సవాలు విసురుతున్నందున వీటిలో దృష్టిలో ఉంచుకుని సైన్యాధికారులు విస్తతమైన, లోతైన విశ్లేషణ చేయాల్సి ఉందని రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల లక్నోలో జరిగిన త్రివిధ దళాల కమాండర్ల సంయుక్త సమావేశంలో దిశానిర్దేశం చేశారు. రష్యా-ఉక్రెయిన్, గాజా సంక్షోభం, బంగ్లాదేశ్ పరిస్థితులను విశ్లేషించడం ద్వారా భవిష్యత్తుల్లో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేయగలుగుతుతామని, ఊహించని పరిణామాలను దీటుగా ఎదుర్కోగలుగుతామని అన్నారు.

## అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా

### 370 అధికరణ రద్దు చారిత్రక నిర్ణయం

జమ్మూకశ్మీర్‌ను స్వయం ప్రతి పత్రి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని అమిత్‌షా ప్రశంసించారు. తద్వారా జమ్మూకశ్మీర్‌లో శాంతి, ప్రగతి, సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సైలెంట్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభం లేదని, నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను అంగీకరిస్తున్నా లేదా అనేది రాహుల్ గాంధీ దేశ ప్రజలు, జమ్మూకశ్మీర్ ప్రజల ముందు వివరణ ఇవ్వాలన్నారు. 370వ అధికరణ అనేది గత చరిత్ర అని, ఎట్టి పరిస్థితుల్లోనూ పునరుద్ధరణ జరగదని చెప్పారు. ఆర్టికల్ 370 కారణంగానే జమ్మూకశ్మీర్ యువకులు హింస వైపు మళ్లారని గుర్తుచేశారు. కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా రూ.18,000 ఇచ్చేందుకు 'మా సమ్మాన్ యోజన' అనే పథకం తీసుకువస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలెండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. 'ప్రగత శిక్షా యోజన' కింద కాలేజీ విద్యార్థులకు ట్రావెల్ అలవెన్స్‌గా ఏటా రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చింది. 'పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన' కింద జమ్మూకశ్మీర్‌లో 5 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామన వాగ్దానం చేసింది.

## తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం కన్నుమూశారు 52 ఏళ్ల బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్‌లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి చాలా పోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటన్నారు. వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయానికి మాజీ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. హరీశ్ రావు వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు. ఇదిలావుంటే జిట్టా బాలకృష్ణా రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, జిట్టా అభిమానులు అడ్డగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు.

## ఖైరతాబాద్ గణపతిని చూశారా..

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా వినాయక చవితి సందడి నెలకొంది. వినాయక ప్రతిమలు కొనుగోలు చేసే బిజీలో భక్తులు ఉన్నారు. పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు మహిళలు పోటెత్తారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ఖైరతాబాద్ గణపతి. ఈ సారి 70 అడుగుల్లో వినాయకుడు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏళ్లు అవుతున్నందున 70 అడుగుల పొడవుతో ప్రతిమను ఏర్పాటు చేశారు. సప్తముఖ మహాశక్తి రూపంలో లంబోదరుడు దర్శనం ఇస్తోన్నారు.

7 తలలు, 14 చేతులు

ఖైరతాబాద్‌లో సప్తముఖ మహాశక్తి రూపంలో వినాయకుడు కొలువై ఉన్నాడు. గణపతి కుడివైపున శ్రీనివాస కల్యాణం, ఎడమవైపు శివపార్వతుల కల్యాణ ప్రతిమలను నెలకొల్పారు. అయోధ్యలో ప్రతిష్టించిన బాల రాముడు, రాహువు, కేతువును ప్రతిష్టించారు. గతంలో సప్తముఖ మహా గణపతిని రూపొందించారు. ఈ సారి రూపొదించిన ప్రతిమ అందుకు భిన్నంగా ఉంది. ప్రపంచశాంతితోపాటు ప్రజలకు ఆయురారోగ్యాలు కలిగేలా గణపతిని సప్తముఖాలతో పూజించాలని దివ్యజాన సిద్ధాంతి గౌరీభట్ల విఠల శర్మ సూచించారు. ఆ ప్రకారం కమిటీ, ప్రధాన శిల్పి రాజేంద్రన్ వినాయకుడి ప్రతిమను తయారు చేశారు. వినాయకుడికి 7 తలలు, 14 చేతులు, తలలపై నాగ సర్పాలతో కలిసి 70 అడుగుల ఎత్తులో వినాయకుడి ప్రతిమ నెలకొల్పారు. ఖైరతాబాద్ గణేశుడికి పద్మశాలి సంఘం 75 అడుగుల జంజం, 50 అడుగుల కండువాను సమర్పిస్తారు.

తొలి పూజ

శనివారం ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్ గణపతి తొలి పూజ నిర్వహిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు తొలి పూజలో పాల్గొంటారు. గతంలో గవర్నర్లు తొలి పూజలో పాల్గొనేవారు. మధ్యాహ్నం 3 గంటలకు ఖైరతాబాద్ గణపతిని గవర్నర్ దర్శించుకుంటారు. ఖైరతాబాద్ వినాయకుడి ప్రతిమ అత్యంత శోభాయమానంగా ఉంది. చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదు. లంబోదరుడి ప్రతిమను చూసేందుకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసులు, అధికారులు చేశారు.

## జలదిగ్బంధనంలో వనదుర్గా ఆలయం

సూచించారు. వనదుర్గ ప్రాజెక్టువైపు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఎగువ నుంచి సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టుకు ప్రస్తుతం 28,181 క్యూసెక్కుల వరద వస్తుండగా 15,114 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నది. సింగూరు పూర్తిస్థాయి నీటినిల్వ 29.91 టీఎంసీలు. ఇప్పుడు 28.939 టీఎంసీలు నిల్వ ఉన్నది. జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది.

## తెలుగు రాష్ట్రాలకు సాయంపై హెూంశాఖ కీలక ప్రకటన

తెలంగాణ రాష్ట్రాలకు అవసరమైన పూర్తి సహకారం అందజేస్తోన్నాం. వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రతను అంచనా వేయడానికి, వరద నుంచి తక్షణ ఉపశమనం కోసం సిఫార్సు చేయడానికి కేంద్ర నిపుణుల బృందాన్ని విజయవాడకు పంపించాం. వరదల వల్ల సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రభావిత ప్రాంతాలను సందర్శించడానికి హెూం శాఖ ఆధ్వర్యంలో ఇంటర్-మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్‌ని ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్‌కి చెందిన 26 బృందాలు, వైమానిక దళానికి చెందిన 8 హెలికాప్టర్లు, నౌకా దళానికి చెందిన 3 హెలికాప్టర్లు, ఒక డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ పాల్గొన్నాయి అని' కేంద్ర హెూం శాఖ ప్రకటన చేసింది.

## పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధప్రదేశ్‌లో 2013, 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.

## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్ర వారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలిం చాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగా ణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతా ధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధి కంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు.

## ఐదు రోజుల్లో పదిలక్షల మందికి ఆహారం

ఇంత మందికి అందించగలి గామన్నారు. తాము ఎంత ఆహారం వండినా.. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక




# వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పని సరి

## - ఎస్సై బి.రామ్ చరణ్

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరని ఎస్సై బి. రామ్ చరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ...రోడ్ల మీద ,చిన్న చిన్న వీధుల్లో కాకుండా, ప్రజలకు ఇబ్బంది కలగని ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మండపాలను పగడ్బందిగా నిర్మించుకోవాలని, మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని తెలిపారు.అదే విధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా పాటలు పెట్టవద్దని, స్థలం యజమాని, విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని కోరారు. అంతేకాకుండ డిజెలకు అనుమతి ఇవ్వబడదని అన్నారు. మండపం వద్ద నిర్వాహకులు ఎప్పటికి అందుబాటులో ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితిలో డయల్ 100ద్వారా గానీ, నేరుగా సమాచారం ఇవ్వాలని పేర్కోన్నారు. పోలీస్ వారి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తెలిపారు.

# భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన వారు ధైర్యంగా ఉండాలి

## -జమాఅతె ఇస్లామి హింద్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఇటీవల భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన రామన్నపేట కాలనీ మరియు వెంకటేశ్వర కాలనీ వరద బాధితుల ఇండ్ల దగ్గరికి వెళ్లి వంట చేయటానికి కావలిసిన వంట పాత్రలు , కడాయి, ప్లేట్ లు, గ్లాస్ లు, స్టీల్ గిన్నెలు, గంటలు తదితర సామాన్లతో కూడిన కిట్టుగా తయారుచేసి వరద ముంపు బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని మనం ఎంత సహాయం చేసినా తక్కువే అని అన్నారు . సామాజిక సేవకు ప్రాధాన్యత ఇచ్చే సంస్థ జమాఅతె ఇస్లామి హింద్ అందుకే ఆపదలో ఉన్న వారికి చేయూత అందించేందుకు తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యాక్రమములో ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్, , ఇంద్ర నగర్ అధ్యక్షులు అబ్రార్ అలీ, ఉపాధ్యక్షులు యసుఫ్ షరీఫ్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి






హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు : హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రిటైర్డ్ జిల్లా అటవీ అధికారి, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కే. పురుషోత్తం, కార్యదర్శి శ్రవణ్, కోశాధికారి వి.సుధాకర స్వామి జన విజ్ఞాన వేదిక ప్రతినిధి వి.శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సుజాత విద్య నికేతన్ పాఠశాల యందు మట్టి వినాయక విగ్రహములను విద్యార్థులతో తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని ఈ రోజుల్లో సమాజంలో భక్తితో చేసుకోవలసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆడంబరాలకు వెళ్లి పిఓపితో తయారుచేసిన విగ్రహాలను పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితమై చెరువులో నివసించే అనేక ప్రాణులు మరణిస్తున్నాయని కాబట్టి పాఠశాల విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 22 సంవత్సరాలుగా సుమారు 30 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పించుటకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగి చేస్తున్నదని తెలియజేసినారు .పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షులు కే పురుషోత్తం మాట్లాడుతూ పిఓపి తో తయారుచేసిన రసాయనిక రంగులతో వాడిన వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం వలన కోబాల్ట్ నికెల్ మొదలగు క్యాన్సర్ కారక రసాయనాలు కలవడం వలన నీరు కలుషితమై చేపలు మరియు ఆ నీటిని తాగిన పశువులు క్యాన్సర్ బారిన పడుతున్నాయని కాబట్టి పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి పూజించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్, అచ్యుత్ రెడ్డి, వై.అరుణ రాధాకుమారి, సబిహ, సుచిత్ర, జి.సంధ్య, సిహెచ్.సంధ్య ప్రవళిక, గీత, దేవిక, అఖిల, భవాని, సరిత, పి.వెంకటేశ్వర్లు, ఈ.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## -గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి




తెలంగాణ ముచ్చట్లు (నూగురు) వెంకటాపురం ములుగు జిల్లా మండలం కేంద్రంలో ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలు ఆపాలి ఏజెన్సీ భూముల పై సర్వ హక్కులు ఆదివాసులదే 5 వ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదిమ తెగల అభివృద్ధి పరిరక్షించే 1/70 ఎల్టిఆర్ చట్టాలను అధికారులు కచ్చితంగా అమలు చేయాలి. అధికారులు ఉదాసీనతగా వ్యవహరించడంతో గిరిజనేతరులు ప్రభుత్వ భూముల్లో తిష్ఠ వేసి యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని పూనెం సాయి ఆరోపించారు. శుక్రవారం నాడు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని,గిరిజనేతరులు ప్రభుత్వ భూముల క్రయవిక్రయాలు ఆపాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ లక్ష్మీ రాజయ్యకి వినతి పత్రం అందజేశారు.అనంతరం జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు వెన్నుముక లాంటి 1/70 (%ాా=%) చట్టాలు అమలు ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు,ముఖ్యంగా వెంకటాపురం మండలంలో గిరిజన చట్టానికి యథేచ్ఛగా తూట్లు పోడుస్తున్నారు. ఐటీడీఏ కూడా ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని.శివాలయం మొదలుకొని పెట్రోల్ బంక్ వరకు అడ్డగోలుగా జరుగుతున్న అక్రమాలు అధికారుల కళ్లకు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు వీటికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో అక్రమంగా గిరిజనేతరులు నిర్మించిన భవనాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతాం అని హెచ్చరించారు.ప్రభుత్వ భూములను గిరిజెనేతరులు ఆక్రమిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని.వెంకటాపురం(జెడ్) సర్వే నంబర్ 68 లో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాకు గురైందని ఆయన ఆరోపించారు. కబ్జా కి గురైన వెంకటాపురం(జెడ్) సర్వేనెంబర్ 68 గల ప్రభుత్వ భూమిని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకొని,ఇండ్లు లేని పేద ఆదివాసి కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ లో ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇస్తామని హెచ్చరించారు.



# జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతికి నామ సంతాపం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. జిట్టా బాలకృష్ణా రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ప్రాముఖ్యమైన పాత్ర పోషించారని, బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఆయన పార్టీకి అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసినట్లుగా నామ గుర్తు చేశారు. గ్రామీణ యువతను తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉత్తేజపరచడంతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో, అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాలకృష్ణా రెడ్డి మరణం పట్ల వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని నామ తెలిపారు.

# జీఎస్టీ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు వరద బాధితులకు సహాయం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం జిల్లా జిఎస్టి ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు విరాళాలు సేకరించి ఖమ్మం లో వరద బాధితులకు నిత్యావసర సరుకలు, దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. ధంసలపురం కాలానిలో బియ్యం, నూనె, ఉప్పు పప్పులు మొదలైన నిత్యావసర సరుకులు కిట్స్, ఆహారం 120 మంది బాధితులకు అందజేశారు, ఎఫ్ సి ఐ బైపాస్ రోడ్డు ఏరియాలో 500 ఆహారం ప్యాకేట్లు పంపిణీ చేశారు, కరుణగిరి ఏరియాలో రాజీవ్ గృహకల్ప గ్రౌండ్ ఫ్లోర్, పరిసర ప్రాంతాల్లో మునకకు గురైన బాధితులకు 400 దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటువంటి ప్రకృతి విపత్తు సమయంలో చేయూత అందించడానికి అసోసియేషన్ సభ్యులు అందరు, రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు కూడా ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి వరదల్లో అల్లకల్లోలమైనటువంటి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం కే.రామకృష్ణ, బి దుర్గాప్రసాద్ రావు,పవన్ కుమార్, వి సైదులు, జి రమేష్, ఏ రమేష్ బాబు, అనుగుల శ్రీనివాస్, , మల్లికార్జున్, శ్రీధర్ రెడ్డి, వెంకట్,అహ్మద్ ఇతర కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు ఆర్టిఐ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు ను నియమించినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గుండెల రాయుడు కు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.

అనంతరం గుండెల రాయుడు తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు,జి. భాను ప్రసాద్,ఎండి మున్నా,రింగు ధీరజ్, కొమ్ము రాజు,పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు...

## - పర్యావరణ హితంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుందాం...

## - మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఖమ్మం మాజీ ఎంపీ, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు నామ నాగేశ్వరరావు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల వర్షాలు, మున్నేరు వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు అ గణనాథుని దీవెనలతో అండగా నిలబడాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం చేయాలని పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి పని చేస్తేనే సమస్యలను అధిగమించగలమని నామ అన్నారు. పండుగ వేళలో వినాయక చవితిని పర్యావరణ స్నేహపూర్వకంగా జరుపుకోవాలనీ, మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించి పర్యావరణానికి హాని కలగకుండా పండుగను నిర్వహించాలని ఆయన కోరారు. ఖమ్మం వరద బాధితుల సహాయార్థం సిద్ధిపేట నుండి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నిత్యావసర సరుకులు పంపించడం మరియు రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారధి రెడ్డి కోటి విరాళం అందించినందుకు నామ అభినందనలు తెలుపుతూ, బి.ఆర్.ఎస్ శ్రేణులు అందరూ ఈ క్లిష్ట సమయంలో వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పలు స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులను ఆదుకోవడంలో ముందంజలో ఉన్నందుకు ఆయన అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ విద్య వైద్యం పై జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం

## - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ




ప్రభుత్వ వైద్య, విద్య సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. వనపర్తి జిల్లాలో ఇటీవల వివిధ మండల, గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సందర్శించారు. వాటి సమస్యలు ప్రాథమికంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోధించే అధ్యాపకులు నాణ్యతతో కుడిన కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్, అగ్రికల్చర్ ల్యాబ్ తో కూడిన విద్యను అందించాలి, మధ్యాహ్న భోజనంలో పిల్లల బరువు తగ్గట్టుగా పౌష్టికాహారం అందించాలని, సురక్షితమైన తాగునీటిని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ %డ%నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని, పాఠశాల ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రమైన బాత్రూమ్స్ మరియు టాయిలెట్స్ వసతులను కల్పించాలి. శానిటేషన్ చేయడం మరుగుదొడ్లను శుభ్రపరచడం,అన్ని రకాల రోగులకు సంబంధించిన డాక్టర్లను అందుబాటులో ఉంచే ప్రజలకు 24/7 వైద్య సేవలు అందించే విధంగా చూడాలని, అన్ని రకల రోగాలకు సంబంధించిన మందులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా రక్తా మరియు మూత్ర, %ఇ-త్జీఎ%, సిటీస్కాన్ ఎంఆర్ఐ కాని పరికరాలను కూడా అందుబాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వం కల్పించాలని, ఏ రకమైన టెస్ట్ రిపోర్ట్ అయిన 12 గంటలో రోగులకు అందించాలని, అన్ని శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా చొరవ చూపాలని, సూచించాలని అధ్యయనం చేసిన వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ ఆదర్శ్ సురభి గారికి ఇవ్వడం జరిగింది, అలాగే ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను మరియు శానిటేషన్, ఫార్మసీ, పేషెంట్స్ బెడ్స్ ల్యాబ్స్ సందర్శించిన విద్య, వైద్యం వసతి రోగులకు కల్పించిన తీరును నాయకులు కలెక్టర్ గారికి వివరిస్తూ ప్రైవేట్ హాస్పటల్లో యాంటీబయాటిక్ అండ్ స్టెరాయిడ్స్, విచ్చలవిడిగా వినియోగాని నియంత్రిస్తూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్న డబ్బును అరికట్టాలని తెలియజేస్తూ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, మన్యం, బలరాం, ఈశ్వర్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ విజయ్ కుమార్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు




ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు: ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పాస్టర్ సిద్దెంకి విజయ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పార్టీ పోలిట్ భ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ,యువసేన మాజీ రాష్ట్ర అధ్యక్షులు పుట్ట బిక్షపతి మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గంగారపు శ్రీనివాస్,బొడ్డు శాంతి సాగర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

## -బాధితులకు అండగా ఉంటామని హామీ

## -నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతురావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాభి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వి హనుమంత రావ్ మాట్లాడుతూ.... అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయనని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంతా వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మం కు బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు సెరవేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్ష లు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను చేశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయుల్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిస్తులను తెలుసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని 600 కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి హ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజక వర్గంలో పెద్దతండ, నాయుడు పేట, సారథి నగర్, బొక్కల గడ్డ, మోతే నగర్, ప్రకాష్ నగర్, ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు భాదితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# బీసీకి వరించిన టిపిసిసి అధ్యక్ష పదవి..!!

## -పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## -గాంధీ భవన్ పీఠంపై ( గౌడు)




హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి)నూతన అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేశారు.గత కొంతకాలం నుంచి తెలంగాణ పిసిసి అధ్యక్ష పదవి ఎవరికీ దక్కుతుందోనని ఉత్కంటకు శుక్రవారం తెరపడింది. అందరూ ఊహించిన విధంగానే అనుకున్నదే జరిగింది, గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఇప్పటివరకు దాదాపు తొమ్మిది నెలల తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని భర్తీ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలెక్కుతుంది, ముఖ్యంగా టిపిసిసి అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల కేటాయింపు వంటి అంశాలకు మార్గం సుగమము అయ్యింది, గౌడ కులానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ జీవితం 1990లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తూ 1994 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు, నిజాంబాద్ జిల్లాకు చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తిరిగి 2013 నుంచి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన వెంటనే 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజాంబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు, ఆ తర్వాత 2021 జూన్ 26న వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు ఇటీవల 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం 2024 జనవరిలో బొమ్మ మహేష్ కుమార్ ఎమ్మెల్సీ పదవిని దక్కించుకున్నారు, ఈ విధంగా అంచలంచలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదుగుతూ చివరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా మహేష్ గౌడ్ నియామకం కావడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు గౌడ కులస్తులు, గౌడ సంక్షేమ సంఘం నాయకులు,బీసీ సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు సంబరాలు అంబరాణి అంటే విధంగా టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకుంటున్నారు.

# 500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు:శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్ ( లాయర్ రాంప్రసాద్ ఆఫీస్ దగ్గర ) 500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు శివ ఇంటీరియర్స్ యం.శివ, మరియు చి. వారణాసి అద్వయ్ సాయి ముకుంద్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ లింగం ప్రసాద్ విచ్చేసి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వారణాసి గాయత్రి ప్రసాద్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్,తెలుగుదేశం నాయకులు పట్టపు చిన్న, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, కట్టా శ్రీనివాసరావు, కుంభం నాగమణి, కంతేటి హరిబాబు, నార్ని రామారావు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273


# పెద్దమ్మతల్లి దివ్యాశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## -ప్రముఖ సామాజిక సేవకులు : తూడి లచ్చన్న



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : గంగాధర మండలంలోని గట్టు బూత్కూర్ గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన "పెద్దమ్మతల్లి పట్నాలు" వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక సేవకులు, టి.ఎల్.యువసేన అధినేత తూడి లచ్చన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దివ్యాశీస్సులతో పంటలు సమృద్ధిగా పండడాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తూడి లచ్చన్న ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పరిశుభ్రత లోనూ చేయుతా



ములుగు, తెలంగాణ ముచ్చట్లు : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు విష జ్వరాలు సంభవిస్తున్నాయని వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ములుగు జిల్లా దిశ అధ్యక్షురాలు పెనుమచ్చ మాదురి ద్వారా విషయం తెలుసుకున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ తమ వంతు చేయూత అందిస్తూ డబల్ బెడ్ రూమ్ ఏరియా పరిసరాలు మొత్తం బ్లీచింగ్ చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ చిడెం సాయి ప్రకాష్, సాయి తేజ, ములుగు జిల్లా దిశ అధ్యక్షురాలు పెనుమచ్చ మాధురి, రావుల నరేంద్ర కుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు సేవా కార్యక్రమాలు

విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు రెండో రోజు సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయని అని వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పెరికే వరప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు మంగళగిరి వద్ద ఆత్మకూరులో వరదలకు గురైన బాధితులకు 200 మందికి పాలు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందని పెరి కె ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. అకస్మాత్తుగా ఈ రకంగా వరదలు రావడం అన్నది చాలా బాధాకరమని ఇలాంటి సమయాల్లో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో ప్రజలు వినాయకచవితి జరుపుకోవాలి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం కలగాలని కోరారు. నిమజ్జన సమయంలో యువత ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావుఇవ్వకుండా కలిసిమెలిసి సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో చెరువుల వద్ద ప్రజలు నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు పర్మిషన్ తప్పనిసరి

## - డీజె లకు అనుమతి లేదు
## - ఎస్ఐ పండుగల తిరుపతి



భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని ఈ. బయ్యారం ఎస్సై పండుగల తిరుపతి సూచించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చిందన్నారు.అనుమతులుపొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి సమాచారం అయినా 100 కి డయల్ చేయండి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచారం మున్సిపల్ పరిధిలో భూగర్భ పనులు ప్రారంభం



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడా లో సీసీ రోడ్డుపనులకు , యంనం పెట్ లో భూగర్భ డ్రెయినేజీ పనులకు, అన్నోజిగుడా ఎన్టీపీసీ చౌరస్తా వద్ద బీటీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడా సాదారణ నీదులు అంచనా వ్యయం దాదాపు 22.50 సీసీ రోడ్డుపనులకు , యంనం పెట్ లో సాదారణ నిధులు అంచనా వ్యయం దాదాపు 15 లక్షల అంచనా వ్యయం తో భూగర్భ డ్రెయినేజీ పనులకు, అన్నోజిగుడా ఎన్టీపీసీ చౌరస్తా వద్దనుండి రాజీవ్ గృహ కల్ప కలని వరకు సాధారణ నిధులు అంచనా వ్యయం 30 లక్షలతో బీటీ రోడ్డు పనులకు ,మొత్తము 67లక్షల 5వేల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలోదశల వారిగా మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నమని ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కౌన్సిలర్లు గోంగళ్ళ మహేష్, నార్రి దానలక్ష్మి కషయ్యా, సింగి రెడ్డి సాయి రెడ్డి సర్వి రవీందర్ గౌడ్, మహిపాల్ నాయకులునల్ల వెల్లి శేఖర్ ముదిరాజ్ భైరా ఐలయ్య, జితేందర్ నాయక్, గోంగళ్ళ బలేశ్, ప్రభాకర్, ఉపేందర్, నర్సయ్య, బొక్కా బుచ్చి రెడ్డి, పి శేఖర్ గౌడ్, రాజు, రాజా రమేష్, జగదీష్, రాజేశ్వర్ రెడ్డి, అర్జున్ యాదవ్, మురళి ముదిరాజ్,అశోక్, తిలక్ నాయక్, ఉసికె రాఘవెందర్, శ్రీధర్ గౌడ్ మహిందర్ నాయక్, వేణుమాధవ్సత్య నారాయణ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో నూతన డ్రైవింగ్ లైసెన్స్ ల పంపిణి



పెడన, తెలంగాణ ముచ్చట్లు : :ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసింది ప్రేమాంజలి సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో 25 మంది యువకులకు నూతన డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆహ్వానించబడిన అతిథి రవికత్. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం మరియు దాని ఉపయోగం గురించి వారికి తెలియజేస్తూ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. అతను కుటుంబం గురించి కూడా మాట్లాడాడు, ఎందుకంటే కుటుంబ సభ్యులు సురక్షితంగా తిరిగి రావాలని ఎదురుచూస్తున్నందున మనం కూడా జాగ్రత్తగా ఉండాలి.

# మట్టి గణపతిని పూజిద్దాం..! ప్రకృతి మాతను మురిపిద్దాం..!!

- పాస్టర్ ఆఫ్ ప్యారిస్ ను వాడకండి
- జలాన్ని గరళంగా మార్చకండి
- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు : అనుముల భాస్కర్



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని "మట్టి గణపతిని పూజిద్దాం.. ప్రకృతి మాతను మురిపిద్దాం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ను వాడకండి... జలాన్ని గరళంగా మార్చకండి" అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మట్టి గణపతులను మాత్రమే పూజించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రజలను పిలుపునిస్తూ, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అనుమల్ల మంజుల

## - తండ్రికి తగ్గ తనయ అని అభినందిస్తున్న ప్రజలు



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి(హ) మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ సామాజిక సేవకులు,మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి తనయ అనుమల్ల మంజుల నగరంలోని "సెయింట్ జార్జ్" పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా (సైన్స్) పని చేస్తున్నారు. గురువారం నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని సదరు పాఠశాల యాజమాన్యం మంజుల విశిష్ట సేవలను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రకటించి, షీల్డ్ బహూకరించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో తండ్రికి తగ్గ తనయ అని మంజులకు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# పునరావస కేంద్రంలో 239 మందికి పులిహోర పొట్లాలు అందజేసిన డి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్



తోట్లవల్లూరు,తెలంగాణ ముచ్చట్లు : తోట్ల వల్లూరు మండలం , బద్రిరాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావస కేంద్రంలో 239 మంది కి పులిహోర పొట్లాలు పంపిణీ చేసినట్లు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పునరావస కేంద్ర ఇంచార్జ్ కొడాలి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, పి.సత్య నారాయ, స్థానిక కార్యకర్తలు,రావెళ్ల పండు, కొల్లూరు నాగరాజు, రావెళ్ల ఫిలిప్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుణ్ కుమార్ మాట్లాడుతూ,ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడానికి, సేవా దృక్పథంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని , పునరావస కేంద్రంలో లంక గ్రామ మైన పిల్లివానిలంకకు చెందిన వరద బాధితులు 170 మంది, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది 35 మంది , సహాయ సిబ్బంది 24 మంది ఉన్నారని ఆయన తెలిపారు.



# ఉత్తమ ఉపాధ్యాయురాలు త్రివేణి కి ఘన సన్మానం..! అభినందనలు...!!

## - స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకం బహూకరణ

## - బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు : కంకణాల జ్యోతిబసు

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వి.త్రివేణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబసు స్థానిక ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ఉత్తమ ఉపాధ్యాయురాలు త్రివేణి ని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేసి, స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని అన్నారు. సన్మాన కార్యక్రమంలో వారి వెంట మాజీ వార్డు సభ్యులు అశోక్ గౌడ్, గొడ్డన్న, గంగయ్య, వి.కనక శేఖర్, జక్కని ఉమేష్, చెరుకు భూమయ్య, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన ఐ సెట్ కౌన్సిలింగ్

## - శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ : పి. ప్రభాకరా చారి




**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం టిజిఐసెట్-2024 ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమయిందని ప్రిన్సిపాల్ పి. ప్రభాకరా చారి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి రోజు 290 మంది అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన పూర్తయిందని, కౌన్సిలింగ్ 9 వ తేది సోమవారం వరకు జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఐ సెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మొదటి దశ ప్రవేశాల ప్రక్రియ చాలా కీలకమని, అభ్యర్థులు తమ అభిరుచి మేరకు వీలయినన్ని ఎక్కువ ఐచ్ఛికాలు ( ఆప్షన్స్) ఇవ్వాలని, అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ నమోదు చేయడం గురించి వివరంగా ప్రధాన పరిశీలన అధికారి రవీందర్ తెలియజేశారన్నారు. శుక్రవారం నిర్వహించిన ఐ సెట్ కౌన్సిలింగ్ లో ఉపన్యాసకులు కుమారస్వామి, శరణ్య, టి. రాజు, శ్రీనివాస్, కిరణ్ కుమార్, శ్రీధర్ అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.

# అంబర్పేట్ లో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** అంబర్పేట్ నీయోజకవర్గం మున్సిపల్ పరిధిలో స్థానిక ఎమ్. ల్. ఏ కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలను ఉచితంగా పంపిణిచేశారు. ప్లాస్టాప్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాలూ పర్యావనం కు ప్రమాదామని అయనన్నారు. మట్టి విగ్రహాలనే పూజించాలనీ ప్రజలకు పిలుపునీచ్చారు. కార్పొరేటర్ పద్మ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్



**ములుగు జిల్లా, కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** గోదావరి ఒడ్డున కోతకు గురవుతున్న భూములకు నష్ట పరిహారం అందించాలని ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకెళ్తాం, అకాల వర్షాల వలన, ఇండ్లు పంట పొలాలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు చేపడుతాం, మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఏటూరునాగారం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించి అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేశారు.ఎంపీ గా గెలిచి ఏటూరునాగారం అభివృద్ధి కోసమై మొదటి సారి ఏటూరునాగారం మండలానికి విచ్చేసిన ఎంపీ బలరాం నాయక్ గారిని మండల కాంగ్రెస్ శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించడం జరిగింది, గోదావరి ఒడ్డున ఉన్నటువంటి 200 పైగా ఎకరాలు కోతకు గురవడం జరిగింది. ములుగు ఏజెన్సీ గ్రామాలలో ఇండ్లు తాత్కాలికంక దెబ్బతిన్న గోడలు కూలిపోయిన వాటికీ,ప్రాంత ప్రజల రైతులు కోతకు గురైనటువంటి భూములకు, పంట పొలాల రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి తెలియజేసి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు చేపడతాం.అదేవిధంగా ఎవరైతే ఇండ్లు కూలినటువంటి ప్రజలు ఉన్నారో సమగ్ర సర్వే చేపట్టి వారి కూడా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు.అకాల వర్షాల వలన ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎటువంటి జబ్బున పడకుండా ముందస్తుగా శానిటేషన్ పనులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల ఉపాధక్షుడు ఎండీ రియాజ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,చౌలం వికాస్, కొగిలా రాజు, భరత్,గాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం

## -అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు : కొట్టెపల్లి సుధాకర్



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు కొట్టెపల్లి సుధాకర్ తదితర సభ్యులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జ్ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందని,ఆ దిశగాహా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కొట్టెపల్లి సుధాకర్ వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓ లు రమేష్,రాజేశ్వర్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మీ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ స్వప్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్,సభ్యులు రాంచందర్, తిరుపతి,బాలయ్య, బాలరాజు,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలోని మట్టి గణపతి పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డ ఇందుప్రియ

**కామారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :** కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం కాకుండా కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి మా లక్ష్యానికి స్పందించి అలాగే మట్టి వినాయక ప్రతిమాలను పూజించడం వల్ల కాలుష్యం నివారణ పాటు పడవచ్చని అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్లు, అనుష ప్రసన్న, రాణి మహేష్, వనిత రామ్మోహన్, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.





# పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం : కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మహేష్ కుమార్ గౌడ్ చైర్మన్ గా నరేందర్ రెడ్డి డైరెక్టర్ గా పనిచేశారు. అనంతరం అదే కార్పొరేషన్ కు నరేందర్ రెడ్డి చైర్మన్ గా పనిచేశారు.

# హై-లెవల్ బ్రిడ్జీ వద్ద తాత్కాలిక పనులు పరిశీలన

## -ఎమ్మెల్యే సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** స్తంభంపల్లి గంజి వాగు పై నిర్మిస్తున్న హై-లెవెల్ బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డు భారీ వర్షాల కారణంగా పూర్తిస్థాయిలో ధ్వంసమైన నేపథ్యంలో గంజి వాగు రోడ్డు మరమ్మతు పనులను శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను పరిశీలించిన వారిలో బోయినిపల్లి మండల తహశీల్దార్, పంచాయతీరాజ్ డి.ఈ,ఏ.ఈ. మాజీ ఎంపిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ జ్యోతి- కరుణాకర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం

# వరద ప్రభావిత ప్రాంతాలలో అండగా నిలిచిన గుడివాడ జనసేన నాయకులు

గుడివాడ నియోజకవర్గ నందివాడ మండలం అరిపిరాల, పోలాసి వారి పాలెం, గ్రామాల్లో బుడమేరు కాలవ, పొంగి గ్రామాల్లో ఇల్లు నీట మునిగిన విషయాన్ని తెలుసుకుని. జనసేన పార్టీ నాయకులు. సందు పవన్ జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఆర్గానిక్ ప్రసాద్ గారు, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గ్రామాన్ని సందర్శించి బాధితులతో కలిసి బుడమేరు వాగుని, పర్యవేక్షించడం జరిగింది. నాయకులు స్థానిక అధికారులతో మాట్లాడుతూ నేడు బుడమేరు గట్టు కోతకు గనక గురైతే మండలంలోని సుమారు 10 గ్రామాలు పూర్తిగా నీట మునుగుతాయన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU





# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయి

- జరిగిన పంట నష్టాన్ని ప్రత్యక్షంగా చూశాను..

- రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దు.. ధైర్యంగా ఉండండి

-కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

- కేంద్ర మంత్రి ముందు తమ గోడును వెళ్లబోసుకున్న రైతులు

కేసరపల్లి, తెలంగాణ ముచ్చట్లు : రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని, జరిగిన పంట నష్టం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన గన్నవరం మండలంలోని కేసరపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి, ఎస్ వి ఎల్ లైలా గ్రీన్ మెడోస్ ప్రవేశ మార్గంలోని తోరణం వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ముందుగా ఆయన, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై సత్యనారాయణ చౌదరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు లతో కలిసి ముంపు బారిన పడిన పంట పొలాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ క్రమంలో కేసరపల్లి గ్రామానికి చెందిన పలగాని శ్రీనివాసరావు మంత్రి ముందు తన గోడును వెళ్ళబోసుకుంటూ తాను 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంటీయు 1318, ఎంటీయు 1061 వరి రకాలను సాగు చేశానని, అయితే నడుములోతు బుడమేరు వరదతో పంట పూర్తిగా మునిగిపోయి కుళ్ళిపోయిందని వేదనతో వరి దుబ్బులను మంత్రికి చూపించాడు. సాధారణంగా ఎకరానికి 35 నుంచి 40 బస్తాల దిగుబడి వస్తుందని, పెట్టుబడి పోను ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు తెలిపారు.

భూయజమానికి ఎకరానికి రూ.15 వేలు కౌలు ముందుగానే చెల్లిస్తామన్నారు. అదేవిధంగా మరో రైతు చదలవాడ కృష్ణారావు మాట్లాడుతూ తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నానని, పంట మొత్తం వరదలకు పూర్తిగా నీట మునిగి నష్టపోయానని రోదించాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలని, పంటలు నష్టపోయి రోడ్డున పడ్డానని, ఎలాగైనా తమను ఆదుకోవాలని కోరారు. విత్తనాలు, ఎరువులు ఇన్పుట్ సబ్సిడీని అందించాలని కోరారు. మంత్రి రైతును అక్కున చేర్చుకుని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిదప వారు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల నష్టంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా మునిగిపోయి దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించేందుకు వచ్చానని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా వరి, అరటి, పసుపు, కంద, తమలపాకు, కూరగాయలు తదితర పంటలు తొమ్మిది రోజుల పాటు నీట మునిగి ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు. తానూ రైతు కుటుంబాన్నించి వచ్చానని, రైతు కష్టాలపై అవగాహన ఉందని అన్నారు. పొలాల్లోని నీరు నాలుగైదు రోజుల్లో బయట పోయి ఉంటే పంట దక్కేందుకు అవకాశం ఉండేదని, కానీ 9 రోజుల పాటు పూర్తిగా నీట మునిగి నష్టపోయిన పంటలను ప్రత్యక్షంగా చూశానన్నారు. వరదల ప్రభావం రైతులపై ప్రత్యక్షంగా పడిందని, దేశ ప్రధానితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులు ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు. సొంత భూమి కలిగిన రైతులతో పాటు కౌలు రైతులను ఆదుకునే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా అడుగులు ముందుకు వేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న రూ.3,400 కోట్ల ఎస్ డి ఆర్ ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్) నిధులతో రైతులకు తాత్కాలిక తక్షణ ఉపశమన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లించకపోవడంతో ప్రస్తుతం అందుకు రైతులు పరిహారాన్ని పొందడానికి అవకాశం లేకుండా పోయిందని, దీనిపై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుత వరద నీరు తగ్గిపోయాక రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. రైతులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాలతో రైతులకు కచ్చితంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ముందుగా ఆయన సభ వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కేసరపల్లి గ్రామానికి చెందిన సీతారామయ్య మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకొని ఎంటీయు 1318 రకం వరి సాగు చేశానన్నారు. వరి నాట్లు వేసి 60 రోజులు అయిందని, ప్రస్తుతం చేలు చిరుపొట్ట దశలో ఉండగా ఈ లోపు బుడమేరు వరద ముంచెత్తి పంటను పూర్తిగా నాశనం చేసిందని వివరించారు. ఇప్పటికీ ఎకరానికి 25 వేల రూపాయలు ఖర్చు చేశానని, భూయజమానికి ఎకరానికి 15 బస్తాలు లెక్కన కౌలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని రైతు మంత్రికి తెలిపారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు ఎడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ 40 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేశానన్నారు. బుడమేరు వరదలతో 70 రోజుల పంట పూర్తిగా నీట మునిగి నష్టం వాటిల్లిందని, కౌలు ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు ముంపు బాధిత గ్రామాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : బుడమేరు ముంపు బాధిత గ్రామాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి బుడమేరు వరద పరిస్థితి పై సమీక్షించారు. బుడమేరు, రైవస్, బందరు, కె.ఈ.బి. బంటుమిల్లి కాలువల ప్రవాహం గురించి రేఖా చిత్రపటం ద్వారా జిల్లా కలెక్టర్కు జలవనరుల శాఖ డి ఈ సూర్య భరత్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరులో వరద నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున మరో 4, 5 గ్రామాల ప్రజలను కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రుద్రపాక, జొన్నపాడు, నందివాడ, ఇలపర్రు, గాజులపాడు గ్రామాల్లోని 500 మంది ప్రజలను వెంటనే ప్రత్యేకమైన బస్సులు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలైన వీకే ఆర్ వి ఎన్ వి కళాశాల, గుడివాడ మినీ బైపాస్ లో ఉన్న బర్న్ బాస్ శాంతి గిరి ఆశ్రమానికి తీసుకొని రావాలన్నారు. బుడమేరులో వరద ఉధృతి మరింత పెరిగితే ఆ గ్రామాల నుండి మరో 1000 మందిని కూడా తీసుకొని రావలసి ఉంటుందన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. బుడమేరు ఉప్పొంగి గ్రామాల్లోకి నీరు వస్తుంటే ప్రజలు అక్కడే ఉండటం క్షేమం కాదని, ప్రభుత్వం పిలుపు మేరకు ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలి వచ్చేందుకు సిద్ధం కావాలని, పరిస్థితి విషమించేంతవరకు ఆగరాదని ప్రజలకు తెలియజేసి వారిని అక్కడి నుండి తీసుకుని రావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, తహసిల్దారు మల్లిక, ఎం వి ఐ లు సంగీతరావు నారాయణస్వామి, జలవనుల శాఖ డి సూర్య భరత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరద బాధిత ప్రాంత ప్రజల రుణాల కాలపరిమితి రీ షెడ్యూల్ చేయాలి

మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో వరద బాధిత ప్రాంత ప్రజల రుణాల కాలపరిమితి రీ షెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లకు సూచిం చారు. జిల్లాలో వరద పరిస్థితి సమీ క్షించేందుకు శుక్రవారం కలెక్టరేట్ మీకోసం హాలులో బ్యాంకర్లతో జిల్లా సమన్వయ సంప్రదింపుల కమిటీ ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో వరద పరిస్థితి సమీక్షించి, ఇప్పటివరకు జిల్లాలో తీసుకున్న సహాయ కార్యక్రమాలు సమీక్షించారు. జిల్లాలో 15 మండలాల్లో 62 గ్రామాలు వరద తాకిడికి గురి కాగా, 20 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, 2.37 లక్షల మంది ప్రజలు వరద ప్రభావానికి గురయ్యారని అన్నారు.






# నందివాడ ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన

-స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ ముంపు గ్రామాలకు వెళుతూ ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాము

-వరద నష్ట అంచనాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా

నందివాడ, తెలంగాణ ముచ్చట్లు : బుడమేరు ముంపు ప్రాంతాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పర్యటించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ ముంపు గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే రాము ప్రజలతో మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. నందివాడ మండలంలో వరద ప్రభావంతో అమెరికా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్న ఎమ్మెల్యే రాము గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నేరుగా ముంపు గ్రామాలకు వెళ్లారు. మోకాళ్ళ లోతు నీళ్లలో నడుచుకుంటూ వెళుతూ మారుమూల ప్రాంతాల ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్యే రాము ఆందోళన చెందవద్దని ప్రజలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బొట్లపై ముంపు ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే రాము స్వయంగా ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనుకోని విధంగా దురదృష్టవశాత్తు ప్రకృతి విపత్తు వచ్చి గ్రామాలు పంటలు మునిగిపోవడం బాధాకరమని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ శుభకార్యంలో అమెరికాలో ఉన్న తాను రాష్ట్రంలో, గుడివాడలో పెట్టుబడుల కోసం అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నానని తెలిపారు. విజయవాడలో వరద వచ్చినప్పుడు తమ పార్టీ శ్రేణుల ద్వారా సహాయ కార్యక్రమాలు అందించామన్నారు. నందివాడ మండలం ముంపునకు గురవుతుందని తెలిసిన వెంటనే మరో రెండు వారాల సమయం ఉన్న అర్ధాంతరంగా పర్యటన ముగించుకొని గుడివాడ వచ్చానని చెప్పారు. ఈ లోపుగా నిరంతరం అధికారులతో సమీక్షిస్తూ ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పార్టీ శ్రేణుల ద్వారా ప్రజలకు సహాయ కార్యక్రమాలను అందించామని ఆయన తెలిపారు. నేడు మేరక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు, పశువుల కోసం గ్రామాల్లో ఉండిపోయిన ప్రజలను పరామర్శించానని ఎమ్మెల్యే రాము తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు గ్రామాల్లో ఉన్న వారికి ఆహార కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నందివాడ మండలంలో జరిగిన నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాలుగా భరోసా కల్పిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ముంపు గ్రామాల పర్యటనలో ఆర్డీవో పద్మావతి, గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై శ్రీనివాసులు, నందివాడ డిప్యూటీ తాసిల్దార్ మల్లికా, పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక
శనివారం 7 -09- 2024


# సినిమా న్యూస్



# నచ్చితే తమన్నాకి నిడివితో పనేంలేదు!



మిల్కీబ్యూటీ తమన్నా సెకెండ్ ఇన్నింగ్స్ కూడా దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. గెస్ట్ రోల్స్..స్పెషల్ అప్పిరియన్స్...ఐటం పాటల్లో నటిస్తూ సత్తా చాటుతుంది. ఈ రకమంగా ఏ నటి లేనంత బిజీగా తమన్నా మాత్రమే ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. సాధారణంగా హీరోయిన్ ఇమేజ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇలాంటి అవకాశాలు వచ్చినా? మరి క్షణం తీరిక లేకుండా ఉండేంత బిజీగా ఉండరు. కానీ తమన్నా మాత్రం వాళ్లందరికీ భిన్నం. హీరోయిన్ గా కొనసాగినంత కాలం ఎంత బిజీగా ఉందో? ఇప్పటికీ అంతే బిజీగా కనిపిస్తోంది. అయితే అందుకు తమన్నా ఇలా ఉన్న ఈ గొప్ప లక్ష్మణాన్ని కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. తాను ఏ సినిమా ఎంపిక చేసుకున్నా? పాత్ర నిడివి ఎంత ఉంది? అన్నది మాత్రం చూడదట. తెరపై కనిపించినంత సేపు ఆ పాత్ర ఎలా ఉంటుంది? అన్న ది ఒక్కటే దృష్టిలో పెట్టుకుని సినిమాకి సైన్ చేస్తోందిట. ఇప్పటివరకూ ఇదే విధానంలో సినిమాలు చేసానని..ఇప్పుడు ఇదే పద్దతిలో కమిట్ అవుతున్నట్లు తెలిపింది. ఇంతవరకూ ఏ సినిమా విషయంలోనూ నిడివిని ఎప్పుడూ పట్టించుకోలేదంది. కేవలం నిడివిని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని సినిమాలు చేయాలంటే? కష్టమైన పనిగానే ఉంటుందని అభిప్రాయ పడింది. పైగా ఈ మధ్య కాలంలో అభిమానులు నన్ను ప్రత్యేక పాత్రల్లో ..ఐటం గాళ్ల్ గా చూడటానికి ఎక్కు వగా ఇష్ట పడుతున్నారు. ఈ నేపథ్యంలో వీలైనంత వరకూ అదే తరహాలో సినిమాలు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే లేడీ ఓరియే టెండ్ సినిమాలు కూడా చేస్తున్నానని తెలిపింది. ప్రస్తుతం తమన్నా చేతిలో చాలా సినిమాలు న్నాయి. అవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇటీవలే స్త్రీ-2లో ఐటంగాళ్ గా మెప్పించిన సంగతి తెలిసిందే.

# నటాషా మళ్లీ కెరీర్ పై దృష్టి పెడుతుందా?



నటాషా స్టాంకోవిచ్ ఇప్పుడు ఫ్రీబర్డ్. హార్దిక్ పాండ్యతో వివాహ జీవితానికి స్వస్తి పలుకుతూ ఇద్దరు విడా కులతో వేరైన సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా నటాషా ఆవివాదంలో ఎంతో నలిగిపోయింది. హార్దిక్ తో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలా? లేదా? అన్నఅంశంపై ఎంతో ఆలోచించి నిలవని బంధంతో సావాసం అన్నది అనవసరంగా భావించి విడాకులతో వేరైంది. ప్రస్తుతం అమ్మడు తన స్వదేశంలో ఉంటుంది. హార్దిక్ తో అధికారికంగా విడిపోయిన అనంతరం కుమారుడిని తీసుకుని వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఇలాంటివి జరిగినప్పుడు తిరిగి కోలుకోవడానికి కొందరికి సమయం పడుతుంది. మనసుకు తగిలిన గాయం నుంచి బయట పడటానికి సమయం తీసుకుంటారు. కానీ నటాషా మాత్రం అలాంటి ఫీలింగ్ ని ఎక్కడా ఫోకస్ చేయకుండా అప్పుడే పనిపై దృష్టి మళ్లించింది. తాజాగా అమ్మడు ఇన్ స్టాలో ఓ కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ డిజైనర్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. అమ్మడు స్కిన్ షోని హైలైట్ చేస్తూ కెమెరాకి వివిధ భంగిమల్లో ఫోజు లిచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నటాషా అందానికి నెటి జనలు ఫిదా అవుతున్నారు. ఓ బిడ్డకు తల్లైనా నటాషా బ్యూటీలో మాత్రం ఇసుమెత్తు కూడా మార్పు రాలేదు. అదే బ్యూటీని మెయింటెన్ చేస్తోంది. కానీ సినిమాలు చేసి మాత్రం ఐదేళు అవుతుంది. 2019 నుంచి అమ్మడు వెండి తెరకు దూరంగానే ఉంది. అప్పటివరకూ సినిమాలు, వెబ్ సిరీస్ లు , మ్యూజిక్ వీడియోలు చేసింది. కానీ హార్దిక్ తో లవ్ లో పడిన తర్వాత వాటన్నింటికి దూరమైంది.

# మిస్టర్ బచ్చన్ బ్యూటీ.. ఈ అందానికి ఒక్క హిట్టు పడితే..



మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ భాగ్యశ్రీ బోర్సే. ఈ బ్యూటీ మొదటి సినిమాలోనే అదిరిపోయే గ్లామర్ షోతో అందరి దృష్టిని తనవైపు తిప్పేసుకుంది. సాంగ్స్ లో తన అందంతో ఒకప్పటి అతిలోకసుందరి శ్రీదేవిని గుర్తుచేసింది. మిస్టర్ బచ్చన్ సినిమా రిలీజ్ కి ముందు టాలీవుడ్ లో భాగ్యశ్రీ బోర్సే మోస్ట్ ట్రెండింగ్ హీరోయిన్ గా మారిపోయింది. ఈ సినిమా తర్వాత భాగ్యశ్రీ స్టార్ హీరోయిన్ అయిపోవడం గ్యారెంటీ అని అందరూ మాట్లాడారు. ఆమె గ్లామరస్ ఫోటోలు కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. మిస్టర్ బచ్చన్ మూవీ ఫ్లాప్ అయిన కూడా సాంగ్స్ జనాలకి బాగా రీచ్ అయ్యాయి. దీంతో భాగ్యశ్రీ బోర్సేకి అవకాశాలు బాగానే వస్తున్నాయనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రకి చెందిన ఈ ముద్దుగుమ్మ హిందీలో యారియాన్ 2 చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. తరువాత చందూ ఛాంపియన్ మూవీలో కూడా ఓ పాత్రలో కనిపించింది. అయితే మొదటి రెండు సినిమాలలో ఆమె హీరోయిన్ గా చేయలేదు.హరీష్ శంకర్ మాత్రం భాగ్యశ్రీ బోర్సేలో హీరోయిన్ ఫీచర్స్ ని చూసి మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ కి పరిచయం చేశాడు. ఈ మూవీ ఫెయిల్యూర్ అయ్యింది. అయిన కూడా భాగ్యశ్రీ తెలుగులో రెండో సినిమాని ఏకంగా విజయ్ దేవరకొండకి జోడీగా చేసే అవకాశం అందుకుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ చేస్తోన్న %ఎ%12 సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ స్టేజ్ లో ఉంది. ఇదిలా ఉంటే భాగ్యశ్రీ బోర్సే ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టీవ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ పిక్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది.

# మహేష్-విజయ్ లో ఒకే రకమైన పోలికలా?



మీనాక్షి చౌదరి కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. వరుస అవకాశాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతోంది. స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. ఇవన్నీ కోరుకుంటే వచ్చిన అవకాశాలు కాదు. అనుకోకుండా వచ్చిన అవకాశాలే. ఈ విషయాన్ని తానెంతో ఓపెన్ గా షేర్ చేసింది. ఏదైనా సహ జంగా జరగాలే తప్ప! పనిగట్టుకుని ప్రయత్నిస్తే అన్నీ సాధ్యం కావు అంటోంది. %-%గుంటూరు కారం%-%తో సూపర్ స్టార్ మహేష్ తో నటించింది. తాజాగా రిలీజ్ అయిన %-%ది గోట్%-% తో తలపతి విజయ్ సరసన నటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య ఎలాంటి పోలికలు గమనిం చారంటే అమ్మడు ఆసక్తికర సమాధానం ఇచ్చింది. మహేష్..విజయ్ మధ్య చాలా పోలికలున్నాయి. ఇద్దరు క్రమశిక్షణ కలిగిన నటులు. సెట్స్ లో అందర్నీ సమానంగా గౌరవిస్తారు. ఇద్దరు ఎంతో పెద్ద స్టార్ హీరోలు. కానీ ఆ ఫీలింగ్ ఎక్కడా వాళ్లలో కనిపించదు. చాలా సింపుల్ గా ఉంటారు. అందరితో సరదాగా మాట్లాడుతారు. కలిసిపోయే మనస్తత్వాలు ఇద్దరివి. ఆ రెండు సినిమా షూటింగ్ లు నాకు బెస్ట్ మెమోరీగా నిలిచి పోతాయి. అలాగే విజయ్ రాజకీయాల్లోకి వెళ్లే ముందు ఆయన చివరి సినిమాలో నేను భాగం అవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో అవకాశం కోసం ఎంతో మంది ఎదురుచూస్తుంటారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in